


తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక




ఆంధ్రప్రదేశ్ సంపుటి:05 సంచిక :103 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజీలు : 10, వెల. 6రూ/ శుక్రవారం 06 ఫిబ్రవరి 2026

# దేశ భద్రతకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉంది

**-సరిహద్దు వెంబడి కంచె నిర్మాణం కోసం కేంద్రానికి భూమి ఇచ్చేందుకు సిద్ధమని ప్రకటన**

**-బీఎస్ఎఫ్ అధికార పరిధి నిర్ణయాన్ని కేంద్రం వెనక్కి తీసుకోవాలని డిమాండ్**

పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ అసెంబ్లీలో కీలక ప్రకటన చేశారు. రాష్ట్రంలో బంగ్లాదేశ్‌తో సరిహద్దు వెంబడి కంచె నిర్మాణం కోసం కేంద్రానికి భూమి ఇచ్చేందుకు సిద్ధమని తెలిపారు. అయితే అంతకంటే ముందు బీఎస్ఎఫ్ అధికార పరిధిని 15 కిలోమీటర్ల నుంచి 50 కిలోమీటర్లకు పెంచుతూ తీసుకున్న ఏకపక్ష నిర్ణయాన్ని కేంద్రం వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు

2



# తెలంగాణను రక్షించుకోవాలంటే బీజేపీకి ఓటు వేయాలి: కిషన్ రెడ్డి

**ఏపీలో ఎన్నో విమానాశ్రయాలు ఉన్నా తెలంగాణలో ఎందుకు లేవని ప్రశ్న**

**కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ బంగారు బాతు అయిందని విమర్శ**

**దేశంలో ఎక్కడ ఎన్నికలు జరిగినా తెలంగాణ నుంచే వెళుతున్నాయని ఆగ్రహం**


తెలంగాణను రక్షించుకోవాలంటే మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీకి ఓటు వేయాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ఇన్నాళ్లు తెలంగాణలో అధికారంలో ఉన్నది కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలేనని, ఏపీలో విమానాశ్రయాలు ఉన్నాయి కానీ తెలంగాణలో ఎందుకు లేవని ప్రశ్నించారు. పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ ఏం చేసిందని ప్రశ్నించారు.కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ బంగారు బాతు అయిందని విమర్శించారు. దేశంలో ఎక్కడ ఎన్నికలు జరిగినా, తెలంగాణ నుంచే డబ్బులు వెళుతున్నాయని ఆరోపించారు. తెలంగాణను కాపాడుకోవాలంటే బీజేపీకి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణలో త్వరలో మున్సిపల్ ఎన్నికలు ఉన్న విషయం తెలిసిందే.



# అనురాగ్ ఠాకూర్‌కు సుప్రీంకోర్టులో భారీ ఊరట

**బీసీసీఐలో ఇక పదవులు చేపట్టవచ్చు...**

దాదాపు 9 ఏళ్లుగా కొనసాగుతున్న నిషేధాన్ని ఎత్తివేసిన సుప్రీంకోర్టు
లోధా కమిటీ సిఫార్సుల వివాదంలో 2017లో ఠాకూర్ పై వేటు
ఇది జీవితకాల నిషేధం కాదని స్పష్టం చేసిన న్యాయస్థానం
బీసీసీఐ వ్యవహారాల్లో పాల్గొనేందుకు ఠాకూర్‌కు తాజాగా అనుమతి



2

# ప్రతి ఎకరాకు నీరందించడమే లక్ష్యం

**- వైసీపీ హయాంలో చేసిన పనులకు బిల్లులు మేమే చెల్లిస్తాం: సీఎం చంద్రబాబు**
**-సాగునీటి సంఘాలు చేపట్టే పనులకు జీఎస్టీ ఉండదని కీలక హామీ**
**-వైసీపీ ప్రభుత్వంలో పెండింగులో ఉన్న బిల్లులు కూడా చెల్లిస్తామని భరోసా**
**-పరుగెత్తే నీటిని నిలిపి భూగర్భ జలాలు పెంచాలని సంఘాలకు సూచన**
**-ప్రత్యామ్నాయ పంటలతో రైతుల ఆదాయం పెంచేలా చర్యలు తీసుకుంటామని వెల్లడి**

రాష్ట్రంలోని ప్రతి ఎకరాకు సాగునీరు అందించే బాధ్యతను నీటి వినియోగదారుల సంఘాలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు. సాగునీటి సంఘాలు చేపట్టే పనులకు జీఎస్టీ లేకుండా చూస్తామని, గత వైసీపీ ప్రభుత్వ హయాంలో చేసిన పనులకు సైతం బిల్లులు చెల్లించే బాధ్యత తమదేనని ఆయన కీలక హామీ ఇచ్చారు. గురువారం అమరావతిలో నీటి వినియోగదారుల సంఘాల అధ్యక్షులు, ప్రతినిధులతో నిర్వహించిన ముఖాముఖి సమావేశంలో సీఎం మాట్లాడారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, "నీటి భద్రత అందరికీ అవసరం కానీ, దాని సంరక్షణపై చాలా మందికి శ్రద్ధ లేదు. పరుగెత్తే నీటిని నిలపాలి, నడిచే నీటిని జలాశయంగా మార్చాలి. అప్పుడే భూగర్భ జలాల మట్టం పెరుగుతుంది" అని సూచించారు.

2



# బొగ్గు గనిలో పేలుడు...

## 16 మంది మృత్యువాత

మేఘాలయలోని బొగ్గు గనిలో భారీ పేలుడు
ఘటనలో 16 మంది కార్మికులు మృతి
మృతుల్లో ఎక్కువ మంది అసోం వాసులుగా అనుమానం
ఘటనా స్థలంలో కొనసాగుతున్న సహాయక చర్యలు



2

# వికసిత భారత్ లక్ష్యంగా దేశం ముందుకు సాగుతోంది

**ప్రధాని మాట్లాడుతుండగా నినాదాలు.. సభ నుంచి వాకౌట్ చేసిన విపక్ష సభ్యులు**

**భారత్‌తో వ్యాపారానికి ప్రపంచ దేశాలు ఆసక్తి చూపుతున్నాయని వ్యాఖ్య**

పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో అధికార, విపక్షాల మధ్య ప్రతిష్ఠంభన కొనసాగుతోంది. గురువారం రాజ్యసభలో రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సమాధానం ఇస్తుండగా, విపక్ష సభ్యులు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ సభా కార్యకలాపాలకు అడ్డంకి కలిగించి, చివరకు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నేతృత్వంలో సభ నుంచి వాకౌట్ చేశారు.మాజీ సైన్యాధిపతి జనరల్ ఎం.ఎం. నరవణే తన ఆత్మకథలో రాసిన కొన్ని కీలక అంశాలపై లోక్‌సభలో చర్చకు అనుమతించకపోవడమే ఈ గందరగోళానికి ప్రధాన కారణం. 2020లో చైనాతో సరిహద్దు

2




ఘర్షణల సమయంలో రాజకీయ నాయకత్వం నుంచి స్పష్టమైన ఆదేశాలు అందలేదని నరవణే పేర్కొన్నారని, ఆ భాగాలను చదివి వినిపించేందుకు లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీకి అవకాశం ఇవ్వలేదని విపక్షాలు ఆరోపిస్తున్నాయి.

## తిరుమల లడ్డూ వ్యవహారంలో సీబీఐ ఎక్కడా క్లీన్ చిట్ ఇవ్వలేదు

**-: పవన్ కల్యాణ్**

గత వైసీపీ ప్రభుత్వంపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తీవ్ర ఆరోపణలు
తిరుమల లడ్డూ ప్రసాదంలో నెయ్యికి బదులు పామాయిల్, రసాయనాలు వాడారని వ్యాఖ్య
అయోధ్య రామమందిర ప్రారంభోత్సవానికి కూడా లక్ష కల్తీ లడ్డూలు పంపారని ఆరోపణ
గత ప్రభుత్వం దేవుడిపైనే పగబట్టిందని, ఇది హిందువుల మనోభావాలను దెబ్బతీయడమేనని విమర్శ
ఈ వ్యవహారంలో ఎక్కడా సీబీఐ క్లీన్ చిట్ ఇవ్వలేదని, వాస్తవాలు బయటపెడతామని స్పష్టీకరణ

2



# బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలది ఫెవికాల్ బంధం

**ఏపీలో అధికారం కోల్పోతామని తెలిసినా సోనియా తెలంగాణ ఇచ్చారని వ్యాఖ్య**
**అసెంబ్లీకి రాని కేసీఆర్‌కు వేతనం కట్ చేయవద్దా అని ప్రశ్న**

2



కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతి కేసులో కేసీఆర్, హరీశ్ రావును, ఫార్ములా ఈ-కార్ రేసింగ్‌లో కేటీఆర్‌ను అరెస్టు చేయాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలది ఫెవికాల్ బంధమని విమర్శించారు. బీఆర్ఎస్ అగ్ర నాయకులను అరెస్టు చేసిన తర్వాతనే మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ నేతలు ఓట్లు అడగాలని డిమాండ్ చేశారు. కరీంనగర్ జిల్లా గుమ్లాపూర్‌లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ, రాష్ట్రంలో 123 మున్సిపాలిటీలు, ఏడు కార్పొరేషన్లలో అభివృద్ధి పనులకు రెండేళ్లలో రూ. 17,442 కోట్లు ఖర్చు చేశామని అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తామని సోనియా గాంధీ కరీంనగర్ గడ్డ నుంచే హామీ ఇచ్చి నెరవేర్చారని అన్నారు. ఏపీలో అధికారం కోల్పోయినా మాట తప్పలేదని అన్నారు. ఏపీ పెట్టుబడిదారులు అడ్డుపడినా ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ ఇచ్చారని గుర్తు చేశారు.

# వికసిత భారత్ లక్ష్యంగా దేశం ముందుకు సాగుతోంది

ఇదే అంశంపై గత మూడు రోజులుగా లోక్‌సభ దద్దరిల్లుతోంది. బుధవారం లోక్‌సభలో మహిళా ఎంపీలు ప్లకార్డులతో నిరసన తెలపడంతో సభ వాయిదా పడి, ప్రధాని ప్రసంగం నిలిచిపోయింది.ఇవాళ రాజ్యసభలోనూ విపక్షాలు భగ్గుమన్నాయి. రాజ్యసభలో విపక్షాల నినాదాలు, అల్లరి మధ్యే ప్రధాని తన ప్రసంగాన్ని కొనసాగించారు. 'వికసిత భారత్' నిర్మాణంలో దేశం సరైన దిశలో వేగంగా పయనిస్తోందని అన్నారు. "గత కొన్ని సంవత్సరాలు దేశ వేగవంతమైన అభివృద్ధికి సాక్ష్యంగా నిలిచాయి. ప్రతి రంగంలోనూ ఇది మార్పుల యుగం" అని పేర్కొన్నారు. ప్రపంచంలోని అభివృద్ధి చెందిన దేశాలు వృద్ధాప్యంలోకి వెళుతుంటే, యువశక్తితో ఉరకలేస్తున్న భారత్ ప్రపంచానికి కొత్త ఆశను అందిస్తోందని వ్యాఖ్యానించారు. ఒకప్పుడు 11వ స్థానంలో ఉన్న భారత ఆర్థిక వ్యవస్థ, ఇప్పుడు ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించే దిశగా సాగుతోందని ధీమా వ్యక్తం చేశారు.అంతర్జాతీయంగా భారత్ ప్రతిష్ఠ పెరిగిందని, ఇటీవలే 9 కీలక వాణిజ్య ఒప్పందాలు కుదిరాయని ప్రధాని తెలిపారు. ముఖ్యంగా యూరోపియన్ యూనియన్‌తో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాన్ని 'మదర్ ఆఫ్ ఆల్ డీల్స్'గా అభివర్ణించారు. గత కొన్నేళ్లుగా చేపట్టిన సంస్కరణల కారణంగా ప్రపంచ దేశాలు ఇప్పుడు భారత్‌తో వ్యాపారం చేయడానికి ఎంతో ఆసక్తిగా ఉన్నాయని స్పష్టం చేశారు. ప్రధాని మాట్లాడుతున్నంత సేపు విపక్ష సభ్యులు 'విపక్ష నేతను మాట్లాడనివ్వండి', 'నియంతృత్వం నశించాలి' వంటి నినాదాలతో హోరెత్తించారు. ఈ క్రమంలో ప్రధాని మోదీ, విపక్ష నేత మల్లికార్జున ఖర్గేపై సరదాగా వ్యాఖ్యలు చేశారు. "ఖర్గే జీ వయసు, సీనియారిటీని దృష్టిలో ఉంచుకుని ఆయన కూర్చునే నినాదాలు చేసేందుకు అనుమతి ఇవ్వాలి" అని ప్యానెల్ స్పీకర్ ను కోరుతున్నట్లు చమత్కరించారు. ఈ క్రమంలో విపక్షాలు సభ నుంచి నిష్క్రమించాయి. పార్లమెంటరీ సంప్రదాయాలను ప్రభుత్వం కాలరాస్తోందని విపక్షాలు ఆరోపిస్తుండగా, అభివృద్ధి అజెండానే తమకు ముఖ్యమని ప్రభుత్వం స్పష్టం చేస్తోంది.

## అనురాగ్ ఠాకూర్‌కు సుప్రీంకోర్టులో భారీ ఊరట

భారత క్రికెట్ నియంత్రణ బోర్డు (బీసీసీఐ) మాజీ అధ్యక్షుడు, కేంద్ర మాజీ మంత్రి, బీజేపీ ఎంపీ అనురాగ్ ఠాకూర్‌కు సుప్రీంకోర్టులో భారీ ఊరట లభించింది. బీసీసీఐలో ఎలాంటి పదవులు చేపట్టకుండా ఆయనపై దాదాపు 9 ఏళ్ల క్రితం విధించిన నిషేధాన్ని సర్వోన్నత న్యాయస్థానం గురువారం ఎత్తివేసింది. 2017 జనవరిలో ఇచ్చిన పాత ఆదేశాలను సవరిస్తూ ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది.

ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) సూర్య కాంత్, జస్టిస్ జాయ్మల్యా బాగ్చీలతో కూడిన ధర్మాసనం ఈ నిర్ణయం తీసుకుంది. విధించిన నిషేధం జీవితకాలం కొనసాగేది కాదని ధర్మాసనం స్పష్టం చేసింది. దాదాపు 9 ఏళ్లుగా నిషేధం కొనసాగుతోందని, ఈ విషయంలో ఠాకూర్ ఇప్పటికే బేషరతుగా క్షమాపణ చెప్పారని కోర్టు తన ఉత్తర్వుల్లో పేర్కొంది. తాజా తీర్పుతో, బీసీసీఐ నిబంధనల ప్రకారం బోర్డు అంతర్గత, పరిపాలనా వ్యవహారాల్లో పాల్గొనేందుకు ఠాకూర్‌కు మార్గం సుగమమైంది.భారత క్రికెట్ కు సంబంధించి, జస్టిస్ ఆర్.ఎం. లోధా కమిటీ సిఫార్సులను అమలు చేయడానికి నిరాకరించారన్న కారణంతో 2017 జనవరి 2న అప్పటి బీసీసీఐ అధ్యక్షుడు అనురాగ్ ఠాకూర్‌పై సుప్రీంకోర్టు వేటు వేసింది. కోర్టు ఆదేశించిన సంస్కరణల అమలులో బీసీసీఐ నాయకత్వం మొండిగా వ్యవహరించిందని అప్పటి సీజేఐ జస్టిస్ టీ.ఎస్. ఠాకూర్ నేతృత్వంలోని ధర్మాసనం అభిప్రాయపడింది. ఠాకూర్‌తో పాటు కార్యదర్శి అజయ్ షిర్కేను కూడా తొలగించి, బీసీసీఐ పర్యవేక్షణకు ప్రత్యేక కమిటీని నియమించిన విషయం తెలిసిందే.

# దేశ భద్రతకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉంది

.గవర్నర్ ప్రసంగంపై చర్చ సందర్భంగా అసెంబ్లీలో మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం సరిహద్దులో కంచె ఏర్పాటును అడ్డుకుంటోందని కేంద్రం, బీజేపీ నేతలు చేసిన ఆరోపణలను ఆమె కొట్టిపారేశారు. బీఎస్ఎఫ్‌తో సహా అన్ని కేంద్ర సంస్థలు, ఏజెన్సీలకు ఇప్పటికే భూమిని అందించామని తెలిపారు. దేశ భద్రతకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని మమతా బెనర్జీ అన్నారు. కంచె విషయంలో భూమి అనేది సమస్య కానే కాదని అన్నారు.ఎంత భూమి అవసరమైతే అంత కేటాయిస్తామని, కానీ బీఎస్ఎఫ్ అధికార పరిధిపై నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని అన్నారు. కంచె విషయంలో కొన్ని వాస్తవాలనే బీజేపీ ప్రజల ముందు ఉంచుతోందని ఆరోపించారు. రాష్ట్రం ఇప్పటికే ఎంత భూమిని ఇచ్చిందనే వివరాలను కేంద్ర మంత్రి అమిత్ షా వెల్లడించలేదని ఆవేదన వ్యక్తం చేశారు.బెంగాల్‌లో చొరబాట్లు ముప్పుగా పరిణమించాయని, కంచె కోసం భూమి కోరుతూ కేంద్రం పలుమార్లు లేఖలు రాసినా ప్రభుత్వం సానుకూలంగా స్పందించలేదని ప్రతిపక్ష నేత సువెందు అధికారి ఆరోపించారు. అయితే చొరబాట్లపై సాక్ష్యాలను చూపించాలని మమతా బెనర్జీ సవాల్ చేశారు. కంచె కోసం ఇప్పటికే కేటాయించిన భూమిలో ముందుగా పనులు పూర్తి చేయాలని సూచించారు.

# ప్రతి ఎకరాకు నీరందించడమే లక్ష్యం

రాష్ట్రంలో ఉన్న 40 జీవనదుల నీటిని సమర్థవంతంగా వినియోగించుకుంటే కరవు అనే మాటే వినిపించదని ఆయన స్పష్టం చేశారు. ఒకప్పుడు రైతు ఆత్మహత్యలకు కేంద్రంగా ఉన్న రాష్ట్రాన్ని, ఇప్పుడు రైతులకు అనుకూలమైన రాష్ట్రంగా మారుస్తున్నామని తెలిపారు.సాగునీటి సంఘాలకు నామినేషన్ పద్ధతిలో పనులు అప్పగిస్తున్నందున, చివరి ఆయకట్టు వరకు నీరు చేరేలా చూడాల్సిన బాధ్యత వాటిపైనే ఉందని సీఎం దిశానిర్దేశం చేశారు. నీటి పన్నులు వసూలు చేసుకుని, ఆ నిధులతో కాలువల నిర్వహణను సమర్థవంతంగా చేపట్టవచ్చని సూచించారు. రాష్ట్రంలో 6,700 నీటి వినియోగదారుల సంఘాలు, 58 డిస్ట్రిబ్యూటరీ కమిటీలు, ప్రాజెక్టు కమిటీలకు ఎన్నికలు నిర్వహించిన విషయాన్ని గుర్తు చేశారు. ఖరీఫ్, రబీ సీజన్లకు సరైన సమయంలో నీరందేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు.వరితో పాటు ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులు దృష్టి సారించడం ద్వారా వారి ఆదాయాన్ని పెంచేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని హామీ ఇచ్చారు. ప్రకృతి సేద్యానికి ప్రాధాన్యత ఇస్తూ, భూగర్భ జలాల పెంపు, కాలువలు, ప్రాజెక్టుల నిర్వహణలో సంఘాలు చురుకైన పాత్ర పోషించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# బొగ్గు గనిలో పేలుడు..

మేఘాలయలో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. తాష్షె ప్రాంతంలోని ఓ బొగ్గు గనిలో గురువారం పేలుడు సంభవించడంతో, 16 మంది కార్మికులు మరణించారు. ఈ దుర్ఘటనతో స్థానికంగా తీవ్ర విషాదం నెలకొంది.వార్తా సంస్థల కథనాల ప్రకారం, గని లోపల ఈ పేలుడు జరగడంతో కార్మికులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మృతులంతా అసోం రాష్ట్రానికి చెందిన వలస కార్మికులుగా అధికారులు అనుమానిస్తున్నారు. వీరిలో ఒకరిని కటిగొరా ప్రాంతానికి చెందిన వ్యక్తిగా గుర్తించారు. మిగతా వారి వివరాలు తెలియాల్సి ఉంది.ఈ దుర్ఘటన గురించి తెలియగానే మేఘాలయ పోలీసులు, సహాయక బృందాలు వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్నాయి. గనిలోపల చిక్కుకున్న వారిని బయటకు తీసుకొచ్చేందుకు సహాయక చర్యలు ముమ్మరంగా కొనసాగిస్తున్నాయి. మేఘాలయలో తరచూ జరుగుతున్న చట్టవిరుద్ధమైన 'ర్యాట్-హోల్' మైనింగ్ వల్లే ఇలాంటి ప్రమాదాలు పునరావృతం అవుతున్నాయని ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.ఈ ఘటనపై పూర్తిస్థాయి దర్యాప్తు ప్రారంభమైంది. ప్రమాదానికి గల కచ్చితమైన కారణాలపై అధికారులు పూర్తి వివరాలు వెల్లడించాల్సి ఉంది.

# బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలది ఫెవికాల్ బంధం

తెలంగాణను కాంగ్రెస్ ఇచ్చినప్పటికీ ఆ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ప్రజలు పట్టం కట్టారని, కానీ ప్రజల ఆకాంక్షలను వారు నెరవేర్చలేకపోయారని విమర్శించారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడి ప్రజాపాలన అందిస్తుంటే తమపై కొంతమంది విషం చిమ్ముతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం దిగిపోవాలని ఆ కుటుంబం దాడి చేస్తోందని మండిపడ్డారు. కేసీఆర్ నెల నెలా వేతనం తీసుకుంటున్నారు కానీ సభకు మాత్రం రావడం లేదని, ఒక్కరోజు కూడా అసెంబ్లీకి రాని ఆయనకు వేతనం కట్ చేయవద్దా అని ప్రశ్నించారు. లోక్ సభ ఎన్నికల్లో ఎనిమిది మంది బీజేపీ ఎంపీలను బీఆర్ఎస్ గెలిపించిందని ఆరోపించారు.మున్సిపల్ ఎన్నికల కోసం బీజేపీ జాతీయ అధ్యక్షుడిని తీసుకువచ్చిందని, కానీ కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావులను అరెస్టు చేశాకే వారు ఓట్లు అడగాలని డిమాండ్ చేశారు. రెండేళ్లు మీరేం చేశారని బీజేపీ ప్రశ్నిస్తోందని, కానీ పదేళ్లు వారేం చేశారో చెప్పడం లేదని చురక అంటించారు. మోదీ, అమిత్ షా ఎవరిని తీసుకొచ్చినా మున్సిపల్ ఎన్నికల్లో ఒక్క సీటు బీజేపీ గెలవదని అన్నారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా ఎందుకు గుర్తించడం లేదని ప్రశ్నించారు.అలాంటప్పుడు బీజేపీ జాతీయ అధ్యక్షుడు తెలంగాణకు ఎందుకోసం వచ్చినట్లని ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్టు అంశంలో సీబీఐ విచారణ చేయించాలని అసెంబ్లీ తీర్మానం చేసి పంపిస్తే కేంద్రం స్పందించలేదని మండిపడ్డారు. ఫార్ములా ఈ రేసు కేసులో చర్యలు తీసుకోవాలని కోరినా స్పందించడం లేదని ఆరోపించారు. మెట్రో రైలు మంజూరు చేయలేదని, మూసీ ప్రక్షాళనకు నిధులు ఇవ్వలేదని అన్నారు. కాళేశ్వరం బీఆర్ఎస్‌కు ఏటీఎంలా మారిందని మోదీ, అమిత్ షా కూడా అన్నారని గుర్తు చేశారు. తాము అధికారంలోకి వచ్చాక ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టామని, ఎంతో అభివృద్ధి చేశామని అన్నారు. వెయ్యి బస్సులకు ఆడబిడ్డలను యజమానులుగా చేశామని, రెండేళ్లలో 70 వేల ఉద్యోగాలు ఇచ్చామని వెల్లడించారు. రైతులకు రుణమాఫీ చేశామని అన్నారు. కానీ బీఆర్ఎస్ హయాంలో ఆడబిడ్డల చీరల్లో కూడా కమీషన్లు తీసుకున్నారని ఆరోపించారు.

# తిరుమల లడ్డూ వ్యవహారంలో సీబీఐ ఎక్కడా క్లీన్ చిట్ ఇవ్వలేదు:

ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, గత వైసీపీ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది భక్తులు ఎంతో పవిత్రంగా భావించే తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీలో గత ప్రభుత్వ హయాంలో భారీ కుంభకోణం జరిగిందని ఆయన ఆరోపించారు. ఈ వ్యవహారం సుప్రీంకోర్టు వరకు వెళ్లినా, ఇందులో సీబీఐ ఎక్కడా క్లీన్ చిట్ ఇవ్వలేదని ఆయన గుర్తుచేశారు. ఈ వ్యవహారంలో దోషులను ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టబోమని, భగవంతుడి ముందు వారు మోకరిల్లే వరకు తమ యుద్ధం ఆగదని హెచ్చరించారు.నెయ్యి పేరుతో పామాయిల్, ప్రమాదకరమైన రసాయనాలు వాడి భక్తుల మనోభావాలను, ఆరోగ్యాన్ని దెబ్బతీశారని ఆయన తీవ్రంగా విమర్శించారు. ఈ వ్యవహారంపై మాట్లాడేటప్పుడు తాము అన్ని పరిణామాలను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నామని, ఈ అంశాన్ని ప్రజల దృష్టికి తీసుకురావడం తన బాధ్యత అని స్పష్టం చేశారు. ఇవాళ ఉండవల్లిలో కూటమి నేతల సమావేశం అనంతరం నిర్వహించిన ప్రెస్ మీట్ లో పవన్ మాట్లాడారు.పవన్ కల్యాణ్ తన ఆరోపణలకు సంబంధించిన గణాంకాలను కూడా మీడియా ముందుంచారు. "తిరుమల తిరుపతి దేవస్థానానికి (టీటీడీ) ఓ నిర్దిష్ట కంపెనీ 59.70 లక్షల కిలోల నెయ్యి సరఫరా చేసినట్లు అధికారికంగా లెక్కలు చూపింది. కానీ, మా వద్ద ఉన్న ఆధారాల ప్రకారం, అదే కంపెనీ 58 లక్షల కిలోలకు పైగా పామాయిల్, దానికి సంబంధించిన ప్లాంట్ బేస్డ్ ఉత్పత్తులను కొనుగోలు చేసింది. అంతేకాకుండా, సుమారు 1.70 లక్షల నుంచి 2 లక్షల కిలోల వరకు రసాయనాలను కూడా కొనుగోలు చేసినట్లు ఆన్ రికార్డ్ ఆధారాలున్నాయి. నెయ్యి సరఫరా చేస్తున్నామని చెప్పి, పామాయిల్, రసాయనాలు కొనుగోలు చేయడం వెనుక ఉన్న మతలబు ఏంటి? ఇది కల్తీ నెయ్యి కాదు, కల్తీ వనస్పతి, కల్తీ పామాయిల్" అని పవన్ వివరించారు. ఈ కుంభకోణం కేవలం తిరుమలతోనే ఆగిపోలేదని, అయోధ్య రామమందిర ప్రాణప్రతిష్ఠ మహోత్సవానికి కూడా ఇక్కడి నుంచి పంపిన లక్ష లడ్డూలు సైతం ఈ కల్తీ నెయ్యితో తయారు చేసినవేనని పవన్ ఆరోపించారు. దేశమంతా ఎంతో పవిత్రంగా జరుపుకున్న కార్యక్రమానికి సైతం కల్తీ లడ్డూలు పంపి హిందువుల మనోభావాలను తీవ్రంగా గాయపరిచారని ఆయన మండిపడ్డారు.గత ప్రభుత్వానికి దేవుడిపై, హిందూ సంప్రదాయాలపై పగ ఉందని, అందుకే ఇలాంటి చర్యలకు పాల్పడ్డారని పవన్ తీవ్రస్థాయిలో విమర్శించారు. "వీరికి ఏడుకొండల స్వామిపై ఎందుకో పగ. ఏడు కొండలు ఎందుకు, రెండు చాలు అన్న చరిత్ర వీరిది. వీరు వ్యక్తులపై, ప్రత్యర్థులపై కాదు, ఏకంగా భగవంతుడిపైనే పగబట్టారు. ఈ కుట్ర వెనుక ఉన్న వారి వారసత్వం, వారి పరంపర ఎలాంటిదో ప్రజలు గమనించాలి. అందుకే ఈ అంశాన్ని సరిదిద్ది, వాస్తవాలను బయటపెట్టాల్సిన అవసరం ఉంది" అని పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన ఈ అక్రమాలపై పూర్తిస్థాయిలో దృష్టి సారించి, బాధ్యులపై చర్యలు తీసుకుంటామని ఆయన పరోక్షంగా హెచ్చరించారు. "గత ఐదేళ్లలో, అంటే 2019 నుంచి 2024 వరకు, రాష్ట్రంలో వైసీపీ పాలనలో హిందూ ధర్మానికి, దేవాలయాలకు తీరని అపచారాలు జరిగాయి. ఇవి చాలా సున్నితమైన అంశాలు. మత విశ్వాసాలతో ముడిపడి ఉన్న విషయాలపై ఆనాటి ప్రభుత్వ పెద్దలు చూపిన నిర్లక్ష్యం, వారి బాధ్యతారాహిత్యం ప్రజల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీశాయి.ఉదాహరణకు, రామతీర్థంలో సాక్షాత్తూ శ్రీరామచంద్రమూర్తి విగ్రహ శిరచ్ఛేదనం జరిగితే, దాన్ని ఎవరో ఆకతాయి చేసిన పనిగా తేల్చేశారు. పిఠాపురంలో దేవతా విగ్రహాలకు అశుద్ధం పూస్తే, దానిని ఎవరో పిచ్చోడి చర్యగా చిత్రీకరించి చేతులు దులుపుకున్నారు. విజయవాడ కనకదుర్గమ్మ వారి ఆలయంలో వెండి సింహాలు మాయమైతే, 'అవి పోతే ఇంకొకటి కొంటాం, వాటితో ఏమైనా మేడలు, మిద్దెలు కడతామా?' అని అప్పటి మంత్రులు ఎంత నిర్లక్ష్యంగా మాట్లాడారో ప్రజలు మర్చిపోలేదు. ఇక అంతర్వేదిలో పవిత్రమైన రథం కాలిపోతే, దాన్ని మతిస్థిమితం లేని వ్యక్తి చేసిన పనిగా తేల్చేసి కేసును పక్కన పెట్టేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఇలాంటి సంఘటనలు ఎన్నో జరిగినా, ఆనాటి ప్రభుత్వంలో ఒక్కరు కూడా బాధ్యతగా మాట్లాడటం గానీ, కఠిన చర్యలు తీసుకోవడం గానీ చేయలేదు.మేం అధికారంలోకి వచ్చిన తర్వాత, ఇలాంటి పాత విషయాలపై ఆరోపణలు, విమర్శలు చేసి రాజకీయ లబ్ధి పొందాల్సిన అవసరం మాకేముంటుంది? మా దగ్గర స్పష్టమైన ఆధారాలు ఉన్నాయి కాబట్టే ఈ విషయాలను ప్రస్తావిస్తున్నాం. జరిగిన వాస్తవాలు మాకు తెలిసి కూడా ప్రజలకు చెప్పకపోతే, భవిష్యత్తులో వారే మమ్మల్ని నిలదీస్తారు, 'మీకు తెలిసినా ఎందుకు మౌనంగా ఉన్నారు?' అని అడుగుతారు. అందుకే బయటకు వచ్చి మాట్లాడుతున్నాం.గత ఐదేళ్లలో హైందవ సంస్కృతి, మన ధర్మంపై వైసీపీ ప్రభుత్వం తరచుగా దాడులకు, అపవిత్ర కార్యాలకు తెగబడింది. అందుకే దీనిపై మాట్లాడాల్సిన, ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. కనీసం జరిగిన తప్పులకు క్షమాపణ చెప్పాల్సింది పోయి, ఎదురు మాపైనే విమర్శలు చేస్తున్నారు. ఒకటే విషయాన్ని స్పష్టంగా చెప్తున్నాను... భగవంతుడి మీద పగ పెట్టుకున్నవాడు ఎవడైనా సరే సర్వనాశనం అయిపోతాడు. చరిత్రలో అలా బతికి బట్ట కట్టిన దాఖలాలు కూడా లేవు. ఈ విషయాన్ని అందరూ గుర్తుపెట్టుకోవాలి" అని పవన్ తీవ్ర హెచ్చరికలు చేశారు

# డా.పాదర్తి ని కలిసిన జబర్దస్త్ కమెడియన్ ఆర్టిస్ట్ లు

కావలి,

బుధవారం నాడు డా.పాదర్తి నాగరాజు ఆరోగ్యం బాగోలేదు అని తెలుసుకొని కావలి లో పోగ్రామ్ నిమిత్తం వచ్చి, పాదర్తి ని కలిసి ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. డాక్టర్లు చూచిన మేరకు నడుసుకోవాలి అని,అశ్రద్ధ చేయకుండా టైం కు మందులు వాడాలి అని తెలిపారు.తదనంతరం జబర్దస్త్ ఆర్టిస్టులను శాలువా లు సత్కరించి వారి పట్టణం అభిమానాన్ని చూపించారు వారు కూడా అంతే అభిమానాన్ని పాదర్తిని సత్కరించి కావలి కి వస్తే మా పాదర్తిఉన్నాడని అందరి ముందు చప్పడం విశేషం.ఈ కార్యక్రమంలో పాదర్తి ప్రసాద్ రావు,పాదర్తి ఉదయ్ కుమార్ కావలి చిన జియ్యర్ స్వామి కె.శ్రీనివాస





ఆచార్యులు,గాథం శెట్టి వేణుగోపాల్,యేల్చురి రవి,సువర్ణ శ్రీనివాసులు, పెట్టుగాని రమేష్, పెసల పవన్,తదితరులు పాల్గొన్నారు



# సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి! ఎఐటియుసి పిలుపు!



విజేత,(తాడేపల్లిగూడెం) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో:
లేబర్ కోడ్లను రద్దు చేసి పాత కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల12 న తలపెట్టిన సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని ఎఐటియుసి ఏరియా అధ్యక్షుడు ఓసూరి వీర్రాజు పిలుపు ఇచ్చారు. సిపాయిపేటలోని భవననిర్మాణ కార్మికసంఘం కార్యాలయంలో గురువారం నిర్వహించిన ఏరియా సమితి సమావేశానికి ఆయన అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ కార్మిక చట్టాల స్థానంలో కేంద్ర ప్రభుత్వం తెచ్చిన లేబర్ కోడ్లు కార్మిక హక్కులను నీరుకార్చాయన్నారు. కొత్త లేబర్ కోడ్లు కార్మికులను యజమానులకు వెట్టి బానిసలుగా మారుస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కార్మికులు తమ హక్కుల పరిరక్షణకు 12 వ తేదీ జాతీయ సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని కోరారు.ఏరియా సమితి కార్యదర్శి మందలపర్తి హరీష్ మాట్లాడుతూ సార్వత్రిక సమ్మెకు దారి తీసిన పరిస్థితులను కార్మికులకు, ప్రజలకు వివరించాలని , సమ్మె సన్నాహక కార్యక్రమాల్లో సభ్యులు పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఎఐటియుసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి. సోమసుంద ర్ , ఏరియా సమితి ఆర్గనైజింగ్ కార్యదర్శి కే.లక్ష్మీ నారాయణ, కార్యనిర్వాహక అధ్యక్షుడు కళింగ లక్ష్మణరావు , కోశాధికారి అల్లం కుమారస్వామి, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కోశాధికారి తాడికొండ శ్రీనివాసరావు, భవన నిర్మాణ కార్మికసంఘం జిల్లా కార్యదర్శి పోలిరాతి ఆదినారాయణ , ఏరియా అధ్యక్షుడు పడాల శ్రీనివాస్, కార్యదర్శి పంతం రామకృష్ణ , ఆర్గనైజింగ్ కార్యదర్శి కోడె సాయి బాలాజీ, కోశాధికారి మాదు శ్రీనివాస్, ఎఐటియుసి అనుబంధ సంఘాల నాయకులు కొడమంచిలి చంద్రరావు, మండెల రామకృష్ణ, తాడేపల్లి వెంకటేష్, టి. కృష్ణంరాజు, యాళ్ళ శ్రీనివాసరావు , సత్తిశెట్టి అప్పలరాజు, బి.రామమోహన్, మాదాసు సత్యనారాయణ, మాట్లాడారు.
బుధవారం ఏరియా భవననిర్మాణ కార్మికసంఘం సర్వసభ్య సమావేశంలో నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు పడాల శ్రీనివాస్ , కార్యదర్శి పంతం రామకృష్ణ, ఆర్గనైజింగ్ కార్యదర్శి కోడె సాయి బాలాజీని సమావేశంలో సత్కరించారు

## ఆర్ నడింపల్లె కమ్మ వారి పల్లె గ్రామ సచివాలయాలను తనిఖీ చేసిన డిప్యూటీ ఎంపిడిఓ ఎస్ ఏ గఫూర్




రామసముద్రం పిబ్రవరి 5 విజేత
అన్నమయ్య జిల్లా రామసముద్రం మండలం ఆర్ నడింపల్లె, కమ్మ వారి పల్లె గ్రామ సచివాలయాలను ఎంపీడీవో ఎస్ ఏ గఫూర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హాజరు రిజిస్టర్‌తో పాటు ఇతర రిజిస్టర్లను ఆయన పరిశీలించారు. సిబ్బంది విధులకు సమయపాలన పాటించాలని, ప్రభుత్వ సేవలు ప్రజలకు సమర్థంగా అందేలా చూడాలని సూచించారు. అనంతరం కమ్మవారిపల్లె గ్రామ పంచాయతీ లోని ఎర్రబోయినపల్లె గ్రామం లో ఇంటి పన్నుల వసూలు ఇంటి పన్నులు పంచాయతీ కార్యదర్శి నాగరాజ నిర్వహిస్తుండగా డిప్యూటీ ఎంపిడిఓ ఆకస్మిక తనికీ చేపట్టారు. ఇంటి పన్నులవసూలు ప్రక్రియను పరిశీలించిన ఆయన ప్రభుత్వలక్ష్యాలను సాధించేందుకు సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమం లో డిప్యూటీ ఎంపిడిఓ ఎస్ ఏ గఫూర్ పంచాయతీ కార్యదర్శులు సాకమ్మ, రాజశేఖర్ టిడిపి నాయకులు నడింపల్లె రమేష్ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.




## గణపవరం గ్రామంలోని, కావూరు డొంక నందు వేంచేసియున్న శ్రీ శ్రీ శ్రీ వీరాంజనేయ స్వామి వారి తీర్థప్రసాదాలు స్వీకరించిన మాజీ మంత్రివర్యులు, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు




విజేత , గణపవరం
చిలకలూరిపేట నియోజకవర్గం, గణపవరం గ్రామంలోని, కావూరు డొంక నందు వేంచేసియున్న శ్రీ శ్రీ శ్రీ వీరాంజనేయ స్వామి వారి చతుర్ద ( నాలుగవ ) వార్షికోత్సవం సందర్భంగా శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థాన అభివృద్ధి కమిటీ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన హనుమాన్ చాలీసా పారాయణం, సహస్రనామాలతో, పుష్పాలతో, తమలపాకులతో స్వామి వారికి విశేష అలంకరణ మరియు ప్రత్యేక పూజల్లో పాల్గొని, స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించిన మాజీ మంత్రివర్యులు, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు

## చిన్నారి సౌజన్య ను ఆశీర్వదించిన శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్ ,



విజేత , మురికిపూడి
చిలకలూరిపేట మండలం మురికిపూడి గ్రామ మాజీ సర్పంచ్ కీర్తిశేషులు కొమ్మనబోయిన దేవయ్య మనమరాలి (రామరాజు కుమార్తె) నూతన వస్త్ర బహుకరణ వేడుక వారి స్వగృహం నందు జరుగుచుండగా ఆ వేడుకకు హాజరై చిన్నారి సౌజన్య ను ఆశీర్వదించిన శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్ , సోమేపల్లి వెంకటసుబ్బయ్య సోమేపల్లి వాసు ఈ కార్యక్రమంలో లికొమ్మనబోయిన రాము, రవ్వలకొండ రమేష్, ఆది బాబు , షేక్ దాజులు తదితరులున్నారు



## జగన్‌ను కలిసిన రఘురామ్ నాయుడు




విజేత,,(తాడేపల్లిగూడెం) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో: వైపై కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని నియోజకవర్గం పార్టీ కోఆర్డినేటర్ వడ్డీ రఘురామ్ నాయుడు గురువారం కలిశారు. భీమవరంలో శాసనమండలి చైర్మన్ కొయ్యే మోషేన్ రాజు కుమారుడి వివాహానికి హాజరైన సందర్భంగా హెలిప్యాడ్ వద్ద జగన్ ను వడ్డీ మర్యాదపూర్వకంగా కలిశారు.

## హిందూ ధర్మ పరిరక్షణ అందరి బాధ్యత

### -శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్

విజేత ,(తాడేపల్లిగూడెం) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో: ప్రపంచంలోనే ఎంతో గొప్పదైన పవిత్రమైన హిందూ ధర్మాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి పౌరుడు పై ఉందని శాసనసభ్యులు, ప్రభుత్వం విప్ బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. స్థానిక ద్వారకా నగర్ లో ఉన్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందూ ధర్మాన్ని ఆచరించవే కాకుండా అందులోని విశిష్టతను నలుమూలల ప్రచారం చేయాలన్నారు. ఇతర మతంలో ఉన్న నిబద్ధత హిందువులలో కనిపించడం లేదంటూ ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి ప్రతి ఒక్కరు సహకరించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ దాసరి మల్లికార్జునరావు, ఆలయ గౌరవ అధ్యక్షులు కాళ్ళ గోపికృష్ణ, మలిరెడ్డి కనికి రెడ్డి, మారిశెట్టి పోతురాజు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.





## టీడీపీ బలోపేతానికి మరో అడుగు

### ప్రమాణ స్వీకారం జిల్లా అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మ

విజేత మంత్రాలయం:కర్నూల్ లో ఘనంగా జిల్లా అధ్యక్షురాలు,జిల్లా ఉపాధ్యక్షులు ,జిల్లా అధికార ప్రతినిధి శశిరేఖ,ప్రధాన కార్యదర్శి రాగమ్మ,ప్రమాణ స్వీకార మహోత్సవంజిల్లా అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మ .పార్లమెంట్ ఉపాధ్యక్షులు చూడి ఉలిగయ్య .నరవ శశి రేఖ పార్లమెంట్ అధికార ప్రతినిధి, కురువ పద్మావతి పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ, బి.అంజినయ్య పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ, ఖలందర్ బాషా పార్లమెంట్ కార్యదర్శి ప్రమాణ స్వీకార మహోత్సవంలో మంత్రాలయం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి శ్రీ ఎన్. రాఘవేంద్ర రెడ్డి . ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.కర్నూల్ ఎం ఆర్ సి కన్వెన్షన్ జరిగిన ఈ సందర్భంగా రాఘవేంద్ర రెడ్డి. మాట్లాడుతూ, పార్టీ బలోపేతం, క్రమశిక్షణతో కూడిన నాయకత్వం, ప్రజాసేవే లక్ష్యంగా టీడీపీ ముందుకు సాగుతుందని తెలిపారు.తెలుగుదేశం పార్టీ జిల్లా క్యాడర్లుగా ఎన్నికైన ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలియజేస్తూ, పార్టీకి మరింత బలాన్ని చేకూర్చేలా అందరూ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## శ్రీ రాఘవడి సన్నిధిలో మూల బృందావనం నాకు ప్రత్యేక పూజలు నిర్వహించి. మొక్కులు తీర్చుకున్న వైయస్సార్సీపి రాష్ట్ర కార్యనిర్వాహక కమిటీ సభ్యులు వై. సీతారామరెడ్డి



విజేత మంత్రాలయం:
కర్నూలు జిల్లా..... మంత్రాలయం లో వెలసిన గ్రామ దేవతలు మంచాలమ్మ, శ్రీ రాఘవేంద్ర స్వామి మూలబృందావనంకు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్న పెద్దాయన టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు /వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్య నిర్వాహక కమిటీ సభ్యులు వై. సీతారామిరెడ్డి . ఈయనతో పాటు వైస్సార్సీపీ మండలాధ్యక్షులు జి. భీమారెడ్డి , సర్పంచ్ తెల్లబండ్ల భీమయ్య, రిటైర్డ్ తహసీల్దార్ వర్మ సార్, గోరుకల్లు కృష్ణ స్వామి, తదితరులు ఉన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరం

### -ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు



అక్షర విజేత నల్లజర్ల.
ముఖ్యమంత్రి సహాయనిది పేద ప్రజలకు ఒక వరం అని గోపాలపురం ఎమ్మెల్యేమద్దిపాటి వెంకట్ రాజు అన్నారు.నల్లజర్ల మండలం అనంతపల్లి గ్రామానికి చెందిన కాలం వెంకట కృష్ణా రావుకి 4 లక్షల 26 వేల రూపాయలు సీఎంఆర్ఎఫ్ చెక్కును ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు కార్యాలయం నందు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు జమ్ముల సతీష్. టిడిపి మండల కార్యదర్శి శ్రీను. గ్రామ టిడిపి అధ్యక్షులు విప్పిలి శ్రీను తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## దళితులకు సహాయ సహకారాలు అందిస్తా

### -బూదూరు వైసిపి నాయకులు జక్కయ్య

### - కుప్పగల్ గ్రామ చర్చి నిర్మాణానికి 20000 ఆర్థిక సాయం

విజేత మంత్రాలయం:
దళితులకు అన్ని విధాలుగా అండగా ఉండి సహాయ సహకారాలు అందిస్తానని బూదురు గ్రామ వైసిపి నాయకులు బుజ్జిగ. జక్కయ్య అన్నారు. మంత్రాలయం మండలం బూదురు గ్రామంలో తన స్వగృహంలో, ఆదోని మండలం కుప్పగల్ గ్రామంలో నిర్మిస్తున్న పరిశుద్ధ ఆలయం చర్చి నిర్మాణానికి 20వేల రూపాయలు ఆర్థిక సాయం, పాస్టర్ దానియేలు సంఘ పెద్దలు శివప్ప శాంతరాజు వేణుగోపాల్,తాయప్ప అందజేశారు. ఈ సందర్భంగా కుప్పగల్ గ్రామానికి చెందిన సంఘ పెద్దలు జక్కయ్యకు శాలువాకప్పి పూలమాలలు వేసి సన్మానించారు.



# కొండవీడును ప్రపంచ ప్రసిద్ధ పర్యాటక కేంద్రంగా మార్చాలన్నదే ముఖ్యమంత్రి ఆశయం : ప్రత్తిపాటి

**- 7, 8 తేదీల్లో నిర్వహించే ఉత్సవాలకు ప్రత్యేక అతిథులుగా కేంద్ర రాష్ట్ర మంత్రులు, పలువురు శాసనసభ్యులు.**

**- రెండురోజులు పర్యాటకులకు గొప్ప అనుభూతినిచ్చే వినోద, సాంస్కృతిక కార్యక్రమాలు.**

**- జిల్లా కలెక్టర్, ఇతర ప్రధానాధికారులు, కూటమి నాయకులతో కలిసి కొండవీడు ఫెస్ట్ : 2026 2కె రన్ లో పాల్గొన్న మాజీమంత్రి.**

విజేత చిలకలూరిపేట
ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడి ఆధ్వర్యంలో 2019 ఫిబ్రవరిలో కొండవీడు ఉత్సవాలు నిర్వహించామని, మరలా ఇన్నేళ్ల తర్వాత అప్పటికంటే ఘనంగా భావితరాలకు కొండవీడు చారిత్రక గొప్పతనం తెలిసేలా 7, 8 తేదీల్లో ఉత్సవాలకు శ్రీకారం చుట్టామని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. గురువారం కొండవీడు ఫెస్ట్ -2026 ప్రచార కార్యక్రమంలో భాగంగా చిలకలూరిపేట పట్టణంలో నిర్వహించిన 2కె రన్ లో ప్రత్తిపాటి పాల్గొన్నారు. పల్నాడు జిల్లా కలెక్టర్ కృతికాశుక్లా, డీ.ఎఫ్.ఓ, ఇతర ప్రధానాధికారులు, కూటమినాయకులతో కలిసి రన్ లో పాల్గొన్న అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు.

రెడ్డిరాజుల ఘనచరిత్రకు ప్రతీక అయిన కొండవీడు కోట గొప్పతనం భావితరాలకు తెలియచేయాలన్న ఆలోచనతోపాటు, కోటను ప్రపంచ ప్రసిద్ధ పర్యాటక, ఆధ్యాత్మిక కేంద్రంగా మార్చాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశయంలో భాగంగా భారీ ఎత్తున కొండవీడు ఉత్సవాలను నిర్వహించనున్నట్టు ప్రత్తిపాటి పేర్కొన్నారు. గతంలో ఎన్నడూ చూడని, అనుభూతి చెందని ప్రత్యేక కార్యక్రమాలు ఉత్సవాల్లో ఏర్పాటు చేశామన్నారు. కొండ పైన, దిగువన పర్యాటకుల ఆనందమే లక్ష్యంగా వివిధ వినోద, సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్టు ప్రత్తిపాటి చెప్పారు. ఉత్సవాల ప్రారంభ వేడుకలకు ప్రత్యేక అతిథులుగా కేంద్రమంత్రి పెమ్మసాని, దేవాదాయమంత్రి ఆనం - మరుసటి రోజు మంత్రులు సత్యప్రసాద్, బీసీ జనార్ధర్ రెడ్డి, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజుల రాక



కొండవీడు ఉత్సవాల ప్రారంభ వేడుకలకు ప్రత్యేక అతిథులుగా కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర దేవాదాయ శాఖమంత్రి ఆనం రామనారాయణ రెడ్డి రానున్నారని ప్రత్తిపాటి చెప్పారు. వారితో పాటు ఎంపీ లావు శ్రీ కృష్ణదేవరాయలు కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నారని ప్రత్తిపాటి తెలిపారు. 7వ తేదీ సాయంత్రం చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు, పలువురు శాసనసభ్యులు వేడుకల్లో సందడి చేస్తారన్నారు.

8వ తేదీ ఉదయం రాష్ట్ర పర్యాటక శాఖమంత్రి కందుల దుర్గేశ్, రోడ్లు భవనాల శాఖా మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి విచ్చేస్తారని, సాయంత్రం డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు, రెవెన్యూ శాఖమంత్రి అనగాని సత్యప్రసాద్, మాజీమంత్రి గంటా శ్రీనివాసరావులు ప్రత్యేక అతిథులుగా విచ్చేయనున్నట్టు ప్రత్తిపాటి పేర్కొన్నారు. వీరే కాకుండా మరికొందరు ప్రజాప్రతినిధులు ఉత్సవాల్లో పాల్గొని సందడి చేస్తారని ఆయన చెప్పారు.



డైనమిక్ కలెక్టర్ కృతికా శుక్లా ఆధ్వర్యంలో, కొండవీడు ఉత్సవాలతో పాటు కోటప్పకొండ తిరునాళ్ల కార్యక్రమాలు ప్రజలు మెచ్చేలా ఈ ఏడాది భారీస్థాయిలో జరగనుందని ప్రత్తిపాటి తెలిపారు. 2 కె మారథాన్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్, ఇతర అధికారులు, వివిధ విద్యాసంస్థల విద్యార్థులు, ప్రజలకు ప్రత్యేక అభినందనలు తెలియచేస్తున్నట్టు ప్రత్తిపాటి చెప్పారు.

**పర్యాటకుల ఆనందానికి లోటు లేకుండా కార్యక్రమాలు : జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా**

సీఆర్డీఏ పరిధిలో మంచి పర్యాటక ప్రాంతంగా కొండవీడు కోట నిలవనుందని, 7, 8 తేదీల్లో నిర్వహించే కొండవీడు ఉత్సవాల విశిష్టతను తెలియచేసేలా నేడు పట్టణంలో భారీస్థాయిలో 2కె రన్ నిర్వహించామని జిల్లా కలెక్టర్ శ్రీమతి కృతికా శుక్లా తెలిపారు.

హెలికాప్టర్ రైడ్, బోటింగ్, హర్స్ రైడింగ్, కయాకి, ఫ్లవర్ షో, కల్చరల్ షోలు ఏర్పాటు చేశామని, పర్యాటకుల ఆనందానికి లోటులేకుండా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని కలెక్టర్ చెప్పారు.



2కె రన్ లో ప్రారంభించిన ప్రత్తిపాటి, కలెక్టర్ బుల్లెట్ లపై కూర్చొని విద్యార్థుల్ని ఉత్సాహపరిచారు. రన్ ప్రారంభానికి ముందే కొండవీడు ఫెస్ట్ -2026 ప్రచార స్టిక్కర్స్, గోడ ప్రతుల్ని ప్రత్తిపాటి, కలెక్టర్, వివిధ విభాగాల అధికారులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డిఎఫ్వో కృష్ణప్రియ, ఆర్డీవో మధులత, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, రాష్ట్ర సాంస్కృతిక విభాగ నాయకులు కందిమల్ల సాంబశివరావు, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ తేళ్ల సుబ్బారావు, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, మున్సిపల్ కమిషనర్ పతి శ్రీహరి, టీడీపీ నాయకులు,ఇనగంటి జగదీష్, అమరా రమాదేవి, బేరింగ్ మౌలాలి, మద్దిబోయిన శివ, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, బీజేపీ నాయకులు నెల్లూరి రంజిత్, ప్రముఖ వైద్యులు కొమ్మినేని వీరశంకరరావు, డిఇ అబ్దుల్ రహీమ్, మున్సిపల్ కౌన్సిలర్లు, కూటమి నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**- ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్**

విజేత,(తాడేపల్లిగూడెం ) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో: రైతుల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. తాడేపల్లిగూడెం మండలం వెంకట రామన్న గూడెంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఆయన పాల్గొన్నారు. రైతులకు పాస్ బుక్కుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతుల ఇబ్బందులను తొలగించేందుకు పలు సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిందన్నారు. కోకో, కొబ్బరి రైతులకు రాయితీలు ఇచ్చామని తెలిపారు. ట్రాక్టర్లు, డ్రోన్లు తదితర వ్యవసాయ పరికరాలను అందజేస్తున్నామ న్నారు. తక్కువ ధరలకు ఎరువులు పురుగు మందులు సరఫరా చేస్తున్నామని చెప్పారు. అధికారం చేపట్టిన వెంటనే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను రద్దు చేసి రైతు లకు మేలుచేశామన్నారు. రాజముద్రతో పట్టాదారు పాసు పుస్తకాలను పంపిణీ చేస్తున్నామని రైతుల భూముల విషయంలో ఎలాంటి అక్రమాలకు తావు లేకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టామన్నారు. గత ప్రభుత్వ అరాచక పాలనలో రైతులను కష్టాలు పాలు చేశారని విమర్శించారు. రైతులు, కార్మికులు, ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ఆలోచన చేస్తుందని తెలిపారు. కూటమి ప్రభుత్వ మంచి పరిపాలనను చూసి ఓర్వలేక వైసీపీ తప్పుడు ప్రచారం చేస్తుందని ఈ విషయాన్ని ప్రజలు గ్రహించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో తాసిల్దార్ సునీల్ కుమార్, బిజెపి ఇన్చార్జి ఈత కోట తాతాజీ, జనసేన పార్టీ మండల అధ్యక్షుడు అడప ప్రసాద్, పెంటపాడు మండల అధ్యక్షుడు పుల్లా బాబి, జనసేన పట్టణ



అధ్యక్షుడు వర్తనపల్లి కాశి,పసుమర్తి రామ్ లక్ష్మణ్
మరిడి చిన్న
అరసాల నారాయుడు
గోతం పోసిబాబు
మణికల లక్ష్మణ రావు
మరిది శ్రీను , చాపల రమేష్ టిడిపి నాయకులు పసుమర్తి రామ్ లక్ష్మణ్, చేపల రమేష్, వాడపల్లి సుబ్బరాజు, పైబోయిన వెంకటరామయ్య, పేతిన గిరి, అధికారు లు,కూటమి నాయకులు పాల్గొన్నారు.

## నేడు కొరుప్రోలు విద్యుత్ సబ్‌స్టేషన్‌లో అక్కడక్కడ విద్యుత్ సరఫరాకు అంతరాయం

పాయకరావుపేట,ఎస్.రాయవరం అక్షర విజేత :ఎస్.రాయవరం మండలం కొరుప్రోలులో గల 132 కెవి విద్యుత్ సబ్స్టేషన్ లో మరమ్మత్తు పనుల కారణంగా నేడు (శుక్రవారం) ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఆ సబ్ స్టేషన్ పరిధిలో అక్కడక్కడ విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగే వీలున్నట్లు ఏపీ ఈపీడీసీఎల్ అనకాపల్లి డివిజనల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాజశేఖర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.



వినియోగదారులకు మెరుగైన విద్యుత్ సరఫరా కోసం ఈ సబ్ స్టేషన్ లో మూడు 33 కెవి సిటి లను మార్పు చేసే కార్యక్రమంలో భాగంగా 5 గంటల పాటు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగే వీలున్నందున విద్యుత్ వినియోదారులు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఇక్కడి సబ్స్టేషన్ మరమ్మతు నిర్వహణ ప్రక్రియలో భాగంగా ఉదయం 9 నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు సబ్ స్టేషన్ పరిధిలో అక్కడక్కడ విద్యుత్ సరఫరా నిలిచి పోనున్నందున మండల కేంద్రం పాయకరావుపేటలో గల విద్యుత్ సబ్స్టేషన్ నుంచి ప్రత్యామ్నాయంగా విద్యుత్ సరఫరా చేస్తారని ఏపీ ఈపీడీసీఎల్ అనకాపల్లి డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాజశేఖర్ తెలియజేశారు.

# పొగాకు తోటలు,క్యూరింగ్ గ్రేడింగ్‌ల పరిశీలన

కందుకూరు,
2025-26 పంటకాలానికి పొగాకు బోర్డు ప్రాంతీయ కార్యాలయం ఒంగోలు మరియ కందుకూరు - 2 పొగాకు బోర్డు వేలం కేంద్రం వారి ఆధ్వర్యంలో పొగాకు కంపెనీల ప్రతినిధులతో కలిసి క్షేత్ర మిత్ర బృందంగా ఏర్పడి కందుకూరు-×× పొగాకు బోర్డు వేలం కేంద్రం పరిధిలోని గ్రామాలలో పర్యటించి పొగాకు రైతులతో మాట్లాడి వారి యొక్క సమస్యలను తెలుసుకొని తగు సలహాలు సూచనలు ఇవ్వటమైనది. ఈ కార్యక్రమానికి ముందుగా బోర్డు అధికారులు మరియు కంపెనీ ప్రతినిధులు రామ చంద్రపురం, వలేటి వారిపాలెం, పోలినేనిపాలెం గ్రామాల రైతులతో కలిసి పొగాకు తోటలును, మరియు బ్యారెనులు, క్యూరింగులు గ్రేడింగులు, పరిశీలించడమైనది. ఈ కార్యక్రమంలో వేలం నిర్వహణాధికారి పొగాకు రైతులకు పొగాకు సాగులో తీసుకోవలసిన ఉత్తమ యాజమాన్య పద్ధతులు వివరించారు. పక్వానికి వచ్చిన ఆకులు మాత్రమే రెలుపులు చెయ్యాలి. ఇంకా క్యూరింగ్ చేయనప్పుడు తగిన సంఖ్యలో మాత్రమే పొగాకు కర్రలను బ్యారెన్ లో ఎక్కించవలెనని, బ్యారెన్ లు అగ్ని ప్రమాదాలు జరగకుండా గొట్టములపై ఇనుప జల్లడలను ఏర్పాటు చేసికొనవలెనని, క్యూరింగ్ వారిగా మండేలు వేసుకొన వలెనని, మండేలను నాణ్యత దెబ్బతిన్న కుండ తిరగ వేసుకొనవలెనని, క్యూరింగ్ చేయనప్పుడు బ్యారన్ లో క్యూరోమీటర్ అమర్చుట



ద్వారా ఉష్ణోగ్రతలను ఎప్పటికప్పుడు తెలుసుకొని పొగాకు రంగు కాపాడుకోవచ్చునని తెలిపారు.

బ్యారన్ లో క్యూరింగ్ చేసేటప్పుడు అగ్ని ప్రమాదం జరిగితే ఆలస్యం కాకుండా పొగాకు బోర్డుకు తెలియజేస్తే మేము ఇన్సూరెన్స్ వాళ్లకు తెలియపరుస్తాము. టార్పాలిన్ పట్టలను వాడుట ద్వారా క్షేత్రస్థాయిలో పొగాకేతర అన్యపదార్థాలను కలవకుండా నివారించవచ్చునని తెలిపారు.

పొగాకు రైతులు అందరూ మంచిగా గ్రేడింగ్ చేసేటప్పుడు అన్య పదార్థాలు లేకుండా చూసుకోవాలని తెలిపినారు. ఈ సంవత్సరం పొగాకు తోటలలో పొగాకు మల్లె ఉందని దానిని పూత వచ్చి విత్తనం ఏర్పడక ముందునే పీకి కాల్చి వేయడం ద్వారా పొగాకుమల్లె ను నివారించవచ్చునని తెలిపారు. వరుసుగా జనుము, నువ్వులు మొదలైన పంటలు వేయటం ద్వారా పొగాకు మల్లెను నివారించవచ్చునని తెలిపారు.



అలాగే ఈ సంవత్సరం వాతావరణం అనుకుకూలించడం వలన పొగాకు తోటల్లో పేను బంక వలన రైతులు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు.

కోల్డ్ స్టోరేజ్ లో నిల్వ చేయించుకునే వాళ్ళు బోర్డు దగ్గరికి వచ్చి బోర్డు క్షేత్ర సహాయాధికారి లేదా బోర్డు క్షేత్రాధికారికి తెలియపరచి అనుమతి తీసుకోవలేను. ఈ కార్యక్రమంలో పొగాకు పొలాలు మరియు క్యూరింగ్, గ్రేడింగ్ లు పరిశీలించి తగు సూచనలు మరియు జాగ్రత్త లు తీసుకోవాల్సిందిగా రైతులకు తెలిపినారు. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ అధికారి రామారావు , ఎస్ జి ఓరాజ గోపాల్, జి.పి.ఐ మేనేజర్ ఉన్నం శ్రీనివాసులు, ఐటీసీ మేనేజర్ ఎం. వెంకట రావు ,

మేనేజర్ ఎ. రామాంజనేయులు,, పోలిశెట్టి,పొగాకు బోర్డు సిబ్బంది మరియు రామచంద్ర పురం, వోలేటివారిపాలెం, మరియు పోలినేనిపాలెం, గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# క్రీడాభివృద్ధికి ప్రభుత్వం కృషి

**-శాప్ చైర్మన్ రవినాయుడు,ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్**



విజేత (తాడేపల్లిగూడెం) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో:, రాష్ట్రంలో క్రీడల అభివృద్ధికి అవసరమైన మౌలిక వసతులు కల్పనకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని శాసనసభ్యులు ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ తెలిపారు. తాడేపల్లిగూడెంలో నిర్మాణం పూర్తి చేసుకున్న ఇండోర్ స్టేడియం ను స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ చైర్మన్ రవి నాయుడు తో కలిసి ఆయన సందర్శించారు. ఇండోర్ స్టేడియంలోని షటిల్, బ్యాడ్మింటన్ కోర్టులను అక్కడున్న మౌలిక వసతులను పరిశీలించారు. తాడేపల్లిగూ డెంలో క్రీడాభివృద్ధికి అధిక ప్రాధాన్యమిస్తున్నట్టు ఎమ్మెల్యే తెలిపారు. దీనిలో భాగంగా స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వివిధ క్రీడలకు సంబంధించిన కోర్టులను ఏర్పాటు చేసి మౌలిక వసతులు కల్పిస్తున్నామ న్నారు. ఇండోర్ స్టేడియం నిర్మాణ పనులు త్వరలో పూర్తిచేసి క్రీడాకారులకు అందుబాటులోకి తెస్తున్నట్టు వివరించారు. శాప్ చైర్మన్ రవి నాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలో నగరాలు పట్టణాలతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో కూడా క్రీడల అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్టు వివరించారు. ఆ మేరకు మౌలిక వసతులు కనిపిస్తున్నట్టు చెప్పారు. ఇందుకు అవసరమైన నిధులను మంజూరు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. స్థానిక ఇండోర్ స్టేడియం నిర్మాణ పనులు వసతులు గురించి బిజెపి పట్టణ అధ్యక్షులు దువ్వా శ్రీనివాస్ వివరించారు. నాయకులు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.